


డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

వెల్లలో ఉచిత పశు వైద్యశిబిరం

ప్రజాశక్తి - రామచంద్రపురం

వెల్ల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు తీసుకువచ్చిన 124 పాడిపశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, అందజేశారు. గ్రామ సర్పంచ్ వీరబోయిన సూరిబాబు శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఆర్.వెంకటేశ్వర్లు, కోనసీమ డిప్యూటీ డైరెక్టర్ నాగేశ్వరరావు, ఎడి ఓ రామకృష్ణ, పశు వైద్యులు డాక్టర్ మేడిశెట్టి కృష్ణార్జున, మండపేట వైద్యులు జీవీఎన్ ప్రసాద్, వెల్ల వైద్యులు రామచంద్రరావు, పామర్రు వైద్యులు బిందు, పశు వైద్య శాఖ సిబ్బంది, గోపాల మిత్రులు, రైతులు పాల్గొన్నారు.



పాడి రైతులకు ఉచితంగా మందుల అందజేత

సమస్యల నిలయం ఎఫ్‌డిటి

- ఎఫ్‌డిటి విద్యా సంస్థల నిర్వహణలో లోపాలు
- పాలక వర్గం, దాతల కుటుంబాల మధ్య విభేదాలు
- జీతాల కోసం అధ్యాపకుల జీవన పోరాటం
- అయోమయంలో విద్యార్థులు

ప్రజాశక్తి - రాజోలు

85 ఏళ్ల స్వర్ణయుగం.. సుదీర్ఘ చరిత్ర.. ఎందరో మేధావులను, రాజకీయ నాయకులను, ఉత్తమ పౌరులను తీర్చిదిద్దిన ఆ విద్యాలయం.. నేడు సమస్యలకు నిలయమయ్యింది. అంతర్వేది పాలెం ఫిర్యా డెవలప్మెంట్ ట్రస్ట్ (ఎఫ్‌డిటి) ఆధ్వర్యంలో నడుస్తోన్న విద్యా సంస్థలు నేడు విద్యార్థులకు పాఠాలు చెప్పే గురువులకు జీతాలు ఇవ్వలేని దుస్థితిలో ఉంది. అంటే యాజమాన్యం ఎంత నిరంకుశ వైఖరితో ఉందో చెప్పకనే అవగతమవుతోంది. జీతాల కోసం జీవన పోరాటం చేస్తున్న అధ్యాపకులు గత 37 రోజులుగా ఉద్యమం చేస్తున్నారు. పిల్లలకు సిలబస్ అవ్వక భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

గతమెంతో ఘనం

విద్యార్థుల ద్వారా రాబట్టిన బిల్డింగ్ ఫండ్, దాతలు ఇచ్చిన విరాళాలు, నాక్ గుర్తింపు, ప్రభుత్వం ఇచ్చిన నిధులతో ఈ విద్యా సంస్థలు ఎంతో అభివృద్ధి చెందాయి. ఇక్కడ విద్యాభ్యాసం చేసిన ఎందరో దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. తాజాగా పాలకవర్గం, దాతల కుటుంబాల మధ్య తలెత్తిన వివాదం, నిధుల దుర్వినియోగం, బైలాకు విరుద్ధంగా ఉన్న పాలకవర్గం నిర్ణయాలతో తలెత్తిన వివాదం నేడు విద్యా సంస్థల నిర్వహణపై భారం పడింది.

దాతలే ఆ సంస్థకు మూలాధారం

విద్యపై అవగాహన ఉన్న దాతలు 1940లో చందాలు వేసుకుని ఎఫ్‌డిటి ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేశారు. తదనంతర కాలంలో అది ఇంటర్మీడియట్ స్థాయికి చేరింది. 1872లో ఈ విద్యాసంస్థలో భాగంగానే ఎంవిఎన్‌జెఎస్ అండ్ ఆర్‌విఆర్ డిగ్రీ కళాశాల ఏర్పడింది. నియోజకవర్గంలోని లక్కవరం మంగెన కుటుంబీకులు, గుడిమూల రుద్రరాజు కుటుంబీకులు, మోరిపాలెం, మోరిపోడు ముప్పర్తి

ఇంతటి నిరంకుశం చూడలేదు



చదువు చెప్పిన అధ్యాపకుల పట్ల ఇంత నిరంకుశంగా ఉన్న యాజమాన్యం నేను ఎన్నడూ చూడలేదు. మలికిపురంలో ఎఫ్‌డిటి విద్యా సంస్థలపై ఆరోపణలు రావడంతో రాష్ట్ర ఉన్నత విద్యామండలి విచారణకు ఆదేశిస్తే దానికి కూడా స్టే తెచ్చుకోవడమే వారి ప్రవర్తనను తెలియజేస్తుంది. ప్రభుత్వం ద్వారా తగిన చర్యలు తీసుకుంటాం. విద్యాసంస్థల ఆస్తులు,విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం. సిబ్బంది.జీతాల సమస్యను కూడా పరిష్కరిస్తాం.

-దేవ వర ప్రసాద్, ఎంఎల్ఎ రాజోలు



మలికిపురంలోని ఎమ్‌విఎన్‌జెఎస్ మరియు ఆర్‌విఆర్ డిగ్రీ కళాశాల



ఎమ్‌విఎన్‌జెఎస్ మరియు ఆర్‌విఆర్ కళాశాల ఎదుట అధ్యాపకుల ధర్నా

కుటుంబీకులు, గుడపల్లి ఓగూరి కుటుంబీకులు ఈ విద్యాసంస్థ అభివృద్ధిలో కీలకంగా ఉన్నారు. ఆ కుటుంబాల్లోని వ్యక్తులే పాలకవర్గంలో కీలకంగా వ్యవహరించారు. ప్రయివేటు విద్యా సంస్థ -క్రాస్త 1889లో పాలకవర్గంలో ఉన్న మంగెన కుటుంబం నుంచి మంగెన గంగయ్య ఎంఎల్ఎ కావడంతో విద్యా సంస్థ కరస్పాండెంట్ బాధ్యతలు స్వీకరించారు. అప్పటి సిఎం నేదురుమల్లి జనార్దనరెడ్డి హయాంలో ఈ విద్యా సంస్థలను ఎయిడెడ్ విద్యా సంస్థలుగా గుర్తించి ప్రభుత్వ సాయం అందించింది. కళాశాల అధ్యక్షులుగా ఉన్న అల్లూరి కృష్ణంరాజు కూడా 2004లో ఎంఎల్ఎ కావడంతో ప్రభుత్వ సాయం అందింది. ఫలితంగా రూ.100 కోట్ల ఆస్తులను కలిగి 1200 మందికి పైగా విద్యార్థు లతో నడిచే ఈ విద్యా సంస్థపై గంగయ్య, కృష్ణంరాజు మరణం అనంతరం నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ విద్యా సంస్థల్లో కీలకంగా వ్యవహరించే ఎన్‌ఎసి కుటుంబానికి చెందిన జంపన సత్యనారాయణరాజు సైతం ప్రస్తుత వివాదంలో మిన్నకున్నారు.

అసలు సమస్య గత వైసిపి ప్రభుత్వంతోనే

ప్రభుత్వ ఎయిడెడ్ గా ఉన్న ఈ విద్యా సంస్థలను ప్రభుత్వంలో విలీనం చేయాలని... లేకుంటే స్వతంత్రంగా నిర్వహించుకోవచ్చని గత వైసిపి ప్రభుత్వం సూచించింది. అప్పటి పాలకవర్గం దీనిని ప్రభుత్వానికి అప్పగిస్తూ లెటర్ ఇచ్చింది. అక్కడి నుంచి వివాదం మొదలైంది. పూర్తి పాలకవర్గం ప్రమేయం లేకుండా అరకొర సభ్యుల సంతకాలతో ప్రభుత్వ పరం చేశారని దాతలు, వ్యవస్థాపక కుటుంబాల సభ్యులు కోర్టును ఆశ్రయించారు. మృతిచెందిన పాలకవర్గ సభ్యుల మంగెన గంగయ్య, ఓగూరి వసంతరావు స్థానాల్లో కొత్త సభ్యుల నియామకం జరగలేదు. మోరిపోడుకు చెందిన ముప్పర్తి రామచంద్ర వీరేశలింగం ఉండగా ఆయన సంతకం ఫోర్జరీ చేశారని వ్యవస్థాపక కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. అంతేకాక కళాశాలకు చెందిన నిధుల దుర్వినియోగం చేశారని, కళాశాల ప్రాంగణంలో షాపింగ్ మాల్ నుంచి వచ్చే అద్దె లెక్కలు తేల్చాలని ఫిర్యాదు చేశారు. ఈ లెక్కల నుంచి తప్పించుకునేందుకే హడావుడిగా ప్రభుత్వపరం చేశారని ఆరోపణలు ఉన్నాయి.

ఆ భయంతోనే కోర్టుకు!

ప్రభుత్వంకు కాకుండా ప్రయివేట్ గా నిర్వహణ చేస్తే పాలకవర్గం మార్చాలి. మార్చితే తప్పకుండా అంతకుముందు జరిగిన లావాదేవీలు అప్పగించాలని ఉద్దేశంతో కోర్టును ఆశ్రయించడం మొదలు పెట్టింది యాజమాన్యం. ఆ కోణంలోనే కళాశాల నిర్వహణను భారంగా చూపించాలని దురుద్దేశంతో కొంతమంది విద్యార్థులకు, కొన్ని సంఘాలకు సొమ్ములు ఇచ్చి కళాశాల తీసుకోవాలని ప్రభుత్వం కి లేఖ ఇచ్చారు. అందుకే ప్రభుత్వం ఫీజుల వసూలు చేయించాలని కోరితే అలాగే వసూలు చేసుకోవాలని యాజమాన్యానికి ఆదేశాలు దక్కాయి. దీంతో ఇక్కడ నడిచేది కార్పొరేట్ చదువు. ఫీజు ప్రభుత్వ ఫీజు. జీతాలు ఇవ్వలేం అనే కృత్రిమ సమస్య సృష్టించారు. ఇది ఇలా ఉంటే అక్కడ మొత్తం తీరుపై, అవినీతి ఆరోపణలపై ఐటిఐఎ అధికారులకు విచారణ ఆదేశించారు. పది రోజుల్లో విచారణను పూర్తి చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని కోరింది. అయితే అందులో ఒక సభ్యుడు, ఇక్కడే పని చేసిన మాజీ ప్రిన్సిపల్ కు స్నేహితుడు కావడం.. ఆ మాజీ ప్రిన్సిపల్ యాజమాన్యంకి మద్దతుగా ఉండటంతో ఆ కమిటీ కాస్త కొంచం ఆలస్యం చేయడం ఈలోపు మూడు రోజుల్లో నే యాజమాన్యం కమిటీపై స్టే తెచ్చుకుంది అంటే వారికి ఎంత భయం ఉందో తెలుస్తుంది.

పాలకవర్గాన్ని రద్దు చేయాలని డిమాండ్

విద్యాసంస్థల ప్రస్తుత పాలకవర్గాన్ని రద్దు చేయాలని దాతలు, వ్యవస్థాపక కుటుంబాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. బైలాకు విరుద్ధంగా ప్రస్తుత పాలకవర్గం కొనసాగుతున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. ఎయిడెడ్ విద్యాసంస్థను ప్రభుత్వ పరం చేయాలంటే 2.3 మెజారిటీతో ఆమోదం పొందాలి, అనంతరం పాలకవర్గం ఏకగ్రీవంగా లేఖ రాయాలి. కాని ఇలా జరగలేదని,బైలాకు విరుద్ధంగా పూర్తిస్థాయి కమిటీ లేని పాలక వర్గాన్ని రద్దు చేయాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం వచ్చేవరకు తరువాత విద్యాసంస్థ పాలక వర్గం రద్దయ్యింది. కాని ఇక్కడ కొనసాగడం గమనార్హం. గత నాలుగు నెలలుగా జీతాలు లేక అధ్యాపకులు రోడ్డెక్కారు. ఆందోళనలు చేస్తున్నా యాజమాన్యం గానిప్రభుత్వం కాని జీతాలు ఇవ్వడం లేదు. విద్యాసంస్థల్లో విద్యార్థుల భవిష్యత్ అంధకారంలో పడింది. సిలబస్ పూర్తికాక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

8 నుంచి 15 వరకూ ప్రజాపోరు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

నవంబర్ 8 నుంచి 15 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపోరు కార్యక్రమాన్ని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. కాకినాడలోని సుందరయ్యభవన్‌లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న పారిశ్రామిక విధానాలపై కార్మిక సంఘాలతో సమగ్రంగా చర్చించాలని, తర్వాతే తుది రూపం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పారిశ్రామిక విధానం దివాలాకోరు విధానం అని ఎద్దేవా చేశారు. ముందుగా వ్యవసాయ విధానాన్ని పెట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రగతే లక్ష్యం అంటూ ఆరు కొత్త పాలసీలను ప్రకటించిందన్నారు. ఇందులో భాగంగా 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిందన్నారు. ఇంత వరకూ ఎన్ని ఉద్యోగాలు కల్పించిందో చెప్పాలన్నారు. డిఎస్‌సిపై సంతకం చేశామని చెప్పుకోవడం మినహా నాలుగు నెలలుగా దీని ఊసే ఎత్తలేదన్నారు. డిఎస్‌సి ఎప్పుడు పెడతారనేదానిపై స్పష్టత కరువైందన్నారు. అభ్యర్థులు కోచింగ్‌లు తీసుకుని ఎదురు చూస్తున్నారన్నారు. ఎపిపిఎస్‌సికి చైర్మన్ కూడా లేరన్నారు. 20 లక్షల ఉద్యోగాలని భ్రమలు పెట్టి జనాలను మోసం చేయడం తప్ప ఇంకొకటి కాదన్నారు.

కాకినాడలోనే 2008లో 10 వేల ఎకరాలతో సెజ్ ప్రారంభించారన్నారు. పుష్కరకాలం దాటినా నేటికీ పరిశ్రమలు రాలేదన్నారు. ఇప్పటివరకు అక్కడ ఎన్ని పరిశ్రమలు పెట్టారు? ఎంతమందికి ఉపాధి లభించిందనేది ప్రభుత్వం తేల్చి చెప్పాలన్నారు. పారిశ్రామిక వేత్తలను సష్టిస్తామని చెప్పిన ఆలోచన మంచిదే అయినప్పటికీ మరి వ్యవసాయం ఉత్పత్తి సంగతి ఏంటని ప్రశ్నించారు. అన్నపూర్ణగా పేరు ఉన్న ఎపిని ఆకలిరాజ్యంగా మార్చేస్తారా? అని ప్రశ్నించారు. నేడు వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. రాష్ట్రంలోనే పారిశ్రామికవేత్తలు రూ.లక్ష కోట్లు ఎగ్గొట్టారన్నారు. దమ్ముంటే అవన్నీ ముక్కు పిండి వసూలు చేయాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. గతంలో జగన్ మోడీ జపాన్ని చంద్రబాబు అందుకున్నారని విమర్శించారు. మోడీ చేతిలో కీలుబొమ్మలా మారారన్నారు. విభజన తర్వాత పదేళ్లలో రెండు ప్రభుత్వాలు మారాయని, ఈ కాలంలో ఎంతమందికి ఉపాధి కల్పించారు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలను భ్రమల్లో పెట్టి మోసం చేయడం తగదని ప్రభుత్వానికి హితవు పలికారు. బడా పారిశ్రామికవేత్తలకు అడ్డగోలు భూ పంపిణీ కార్యక్రమాలను నిలుపుదల చేయాలన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాకుండా ఈజ్ ఆఫ్ వెల్ఫేర్, కార్మికులకు కనీస వేతనం, వారి భద్రత సంక్షేమాలను పట్టించుకోవాలన్నారు. కాకినాడ సెజ్‌లో చంద్రబాబు మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని చెప్పారని, కాని చేయలేదన్నారు. ఇప్పుడైనా హామీని అమలు చేయాలన్నారు. సెజ్‌లో పరిశ్రమలను ఏర్పాటు చేయాలి లేదా తిరిగి రైతులకు భూములైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లాలో 10 వేల మంది మత్స్యకారులకు నేటికీ వేట నిషేధ పరిహారం అందలేదన్నారు. తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. తుపానుల సమయంలోనూ వేట నిషేధ పరిహారాన్ని ఇవ్వాలన్నారు. కాకినాడ జిల్లాలో ఏలేరు ఆధునికీకరణను తక్షణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజాపోరును జయప్రదం చేయాలి

ప్రజాసమస్యలపై నవంబర్ 8 నుంచి 15వ తేదీ వరకు ప్రజాపోరు పేరుతో వారం రోజులు పాటు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలను చేపట్టనున్నామన్నారు. వీటిని విజయవంతం చేయాలన్నారు. అలాగే ట్రూఅప్ ఛార్జీల పేరుతో చట్టాలకు వ్యతిరేకంగా ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపుతున్నారన్నారు. వీటిని రద్దు చేయాలని ఈనెల 18న విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నా చేపడుతున్నామన్నారు. నూతన మద్యం పాలసీ వల్ల రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేని చోట్ల షాపులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఎవి.నాగేశ్వరరావు, కాకినాడ జిల్లా సిపిఎం కన్వీనర్ ఎం.రాజ శేఖర్, నాయకులు దువ్వా శేషబాబ్జి, కెఎస్.శ్రీనివాస్, కరణం ప్రసాదరావు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పల్లె పండుగ

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఆలమూరు: పల్లెల అభివృద్ధితోనే దేశ ప్రగతికి సోపానం అవుతుందని, దీనికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. మూలస్థానం, బడుగువానిలంక, మడికి, చెముడులంక, చొప్పెల్లలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా రూ 1.37 కోట్లతో అభివృద్ధి పనులకు గురువారం ఆయన భూమి పూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రాజోలు:** జాతిపిత మహాత్మ గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని నేడు కూటమి ప్రభుత్వం నెరవేర్చ బోతోందని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. గురువారం పల్లె పండుగ- పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా సఖినేటిపల్లి మండలం, మోరి, సఖినేటిపల్లి, సఖినేటిపల్లి లంక, రామేశ్వరం గ్రామాల్లో సిసి రోడ్లుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వరప్రసాద్, మాజీ ఎంఎల్‌సి రుద్రరాజు పద్మరాజు ముఖ్య అథితులుగా హాజరయ్యా రు. కార్యక్రమంలో ఎపి మార్క్ ఫెడ్ డైరక్టర్ గుండుబోగుల పెదకాపు, గెడ్డం మహాలక్ష్మీ ప్రసాద్, ముప్పర్తి నానీ పలువురు పాల్గొన్నారు. **మామిడికుదురు:** మామిడికుదురు మండల పరిధిలో 11 గ్రామాలలో సుమారు రూ.రెండు కోట్ల వ్యయం తో 38 సిసి రోడ్డు లు అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ గురువారం భూమి పూజ చేశారు. కార్యక్రమాల్లో నామన రాంబాబు, మొల్లేటి శ్రీనివాస్, జాలెం శ్రీనివాస రాజా, మెండా ఆదినారాయణ, తండూరి బుజ్జి, విల్ల సుబ్బారావు, మామిడి భగవాన్ తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన:** పల్లెపండుగ- పంచాయతీ వారోత్స వాల్లో భాగంగా చెయ్యేరు,పెనుమల్లె,ఉప్పూడి, కుండలేశ్వరం, కాట్రేనికోన, నడవపల్లి, గెద్దనపల్లి, కొప్పిగుంట, దొంతికుర్రు, పల్లంకుర్రు గ్రామములలో 48 ప్రాంతాలలో రూ.2 కోట్ల 82 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచులు చెల్లి సురేష్, వంక ఏడుకొండలు, గంటి వెంకట సుధాకర్, దంతులూరి సీతారామకృష్ణంరాజు, మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు, చెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



చెముడులంకలో శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎంఎల్ఎ బండారు

ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - కాట్రేనికోన

సహకార బ్యాంక్ సిఇఒ ఇచ్చిన సర్క్యులర్ ను తక్షణమే ఉపసం హరించుకోనీ తమకు న్యాయం చేయాలంటూ ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ఎపి స్టేట్ అగ్రికల్చర్ కో- ఆపరేటివ్ సొసైటీ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు అనుబంధం) అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు వై. రామచంద్రరావు వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం మండలంలో పలు అభివద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన ఎంఎల్ఎ దాట్లకు తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. రామచంద్రరావు మాట్లాడుతూ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఇఒ ఇచ్చిన సర్క్యులర్లో 2019 తర్వాత సహకార ఉద్యోగులుగా నియమించిన వారిని తొలగిం చాలని, 60 సంవత్సరాలు వయసు పైబడిన వారిని తొలగించాలని, కోర్టు అనుమతి లేని వారు పొందిన జీతాలను తిరిగి చెల్లించాలని ఇచ్చిన ఆదేశాలను తక్షణమే ఉపసంహరించుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు, లేనిపక్షంలో నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని, ఈనెల 21వ తేదీన కాకినాడ డిసిసిబి బ్యాంకు వద్ద ఉద్యోగులందరూ హాజరయ్యి సర్క్యులర్‌కి వ్యతిరేకంగా ధర్నాను నిర్వహిస్తామన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నట్లు రామచంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి శ్రీనివాస్, ఆకాశం శ్రీనివాస్, వై.నాని, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఎంఎల్ఎ దాట్లకు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

విద్యుత్ లైన్లలో చెట్ల కొమ్మలు నరకడం, మరమ్మతులు కారణంగా శుక్రవారం సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్ కో ఇఇ ఎం.రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప్పలగుప్తం 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని భీమనపల్లి ఫీడర్ ఎన్.కొత్తపల్లి ఫీడర్ గ్రామాలైన ఉప్పలగుప్తం, గొల్లవిల్లి, భీమనపల్లి, నంగవరం, సూదాపాలెం, విలసవిల్లి, భట్లుపాలెం, సింగరాయపాలెం, మునిపల్లి పెదగాడవిల్లి, చినగాడవిల్లి సన్నవిల్లి, వానపల్లి పాలెం, ఎన్. కొత్తపల్లి, రాఘవులపేట, చీకట్లపాలెం గ్రామాలతో పాటు చల్లపల్లి ఆర్‌డబ్ల్యూఎస్ ఫీడర్ ప్రాంతాలకు చల్లపల్లి ఫీడర్‌లో ఎస్.యానాం, చల్లపల్లి గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

గోపిమూర్తి విజయానికి కృషి చేయాలి

పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి - ఐ.పోలవరం

త్వరలో జరగబోయే శాసన మండలి ఎన్నికలకు అన్ని వర్గాలవారు ఎంపిక చేసిన అభ్యర్థి బొర్రా గోపిమూర్తి విజయానికి కృషి చేయాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు కోరారు. మురమళ్ల గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఎంఎల్‌సి ఐవి సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి చదువుతున్న విధానం గురించి అడిగి తెలుసు కొన్నారు.10వ తరగతి విద్యార్థుల యొక్క బోధనను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొన్నారు. రాబోయే పబ్లిక్ పరీక్షలలో సులభంగా మార్కులు పొందే విధంగా చక్కటి ప్రణాళికతో సిద్ధం కావాలని కొన్ని మెలకువలను విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. గ్రాడ్యుయేట్ పూర్తి చేసినవారు ఈ నెల 31వ తేదీలోగా ఓటును నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయురాలు కె.వెంకటలక్ష్మి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.దుర్గా ప్రసాద్, మండల అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, కార్యదర్శి విబికెవి.శాస్త్రి,ఉపాధ్యాయులు ఉన్నారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి

తాగునీరందేలా చర్యలు తీసుకోవాలి: ఎంపిపి

ప్రజాశక్తి - కొత్తపేట

మంచినీటి పైపులను మరమ్మత్మం నిర్వహించి, ప్రతి ఇంటకీ మంచినీళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎంపిపి మార్గన గంగాధరరావు కోరారు. గురువారం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశము మండల పరిషత్ అధ్యక్షులు మార్గన గంగాధర రావు అధ్యక్షతన నిర్వహించి సమావేశంలో. వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో కొత్తపేట గ్రామ పరిధిలో డ్రెయిన్ మరమ్మతులు నిర్వహించక పోవుటచే డ్రెయిన్ ప్రవాహానికి ఆటంకాలు ఉన్నాయని, గతంలో పనులు చేయవలసి ఉండగా ఇప్పటివరకు చేయలేదని డ్రెయిన్ అసిస్టెంట్ ఇంజనీర్‌ని సభ్యులు ప్రశ్నించారు. మంచినీటి పైప్ లైన్‌లకు మరమ్మతులు చేయాలని సభ్యులు కోరారు. సమావేశములో జెడ్‌పిటిసి సభ్యులు జి.రమాదేవి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పిఎస్.నరేష్ కుమార్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి గంగాధరరావు

అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని నరహరశెట్టి వెంకట్రావు ప్రభుత్వ జూనియర్ కళాశాల ముక్తేశ్వరం, అయినవిల్లి నందు రసాయన శాస్త్రం సబ్జెక్టు బోధించుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డి.శ్రీనివాసరావు గురువారం ప్రకటన ద్వారా తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్ట్ (పోస్ట్ గ్రాడ్యుయేట్) నందు 50 శాతం మార్కులు ఉండాలన్నారు. వీరికి గంటకు రూ.150, గరిష్ఠంగా రూ.10000 వరకు చెల్లిస్తారన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు సంబంధిత సర్టిఫికెట్స్ లను జతచేసి 19.10.2024 తేదీలోపు కళాశాల్లో అందజేయాలన్నారు. ఎంపిక ప్రక్రియ అభ్యర్థులు యొక్క బోధన పటిమను ఆధారంగా చేసుకుని ఉంటుందని ప్రిన్సిపల్ తెలిపారు.

కార్టూ'నిజం'



మావాళ్లూ రెడ్ బుక్స్ రాస్తున్నారు
: జగన్

ఘనంగా వాల్మీకి జయంతి

ప్రజాశక్తి-యంత్రాంగం

మహర్షి వాల్మీకి జయంతిని గురువారం ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అమలాపురంసిటీ: వాల్మీకి మహర్షి జయంతిని గురువారం కలెక్టరేట్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ టివి.ప్రసాద్, కలెక్టరేట్ ఎఒ కె.కాశీ విశ్వేశ్వరరావు, వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్, సహాయ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ దొర, వసతి గృహ సంక్షేమ అధికారులు సిహెచ్.రాధాకృష్ణ, విజయ్, సాయిరాం జానకి, అనురాధ, కామేశ్వరి కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. **మామిడికుదురు:** నేటితరం యువత వాల్మీకిని ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ గౌస్ మోహిద్దీన్ అన్నారు. మామిడికుదురు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం వాల్మీకి జయంతి సర్పంచ్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో పంచాయితీ పాలకవర్గ సభ్యులు,ార్యాలయ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బళ్ల గేటు సెంటర్ గౌడ వీధిలోని హాస్టల్ నందు వాల్మీకి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.



వాల్మీకి వేషధారణలో ఉన్న బాలునికి కలెక్టర్ అభినందన

ఎడతెరపిలేని వర్షంతో అవస్థలు



అద్దంపల్లిలో వర్షానికి నేలకొరిగిన వరిచేలు

ప్రజాశక్తి- రామచంద్రపురం

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు పలుచోట్ల తొలకరి వరి చేలునేలకొరిగాయి. పలు కాలనీలలో రోడ్లు జలమయమయ్యాయి. జనజీవనం స్తంభిం చింది. పలు రోడ్లు ధ్వంసం అయ్యాయి. భారీ వర్షాలకు తొలకరి పంట ఏమవుతుందో నని రైతులు ఆందోళన చెందుతున్నారు. భారీ వర్షాలు ఎప్పుడు తగ్గుతాయని సామాన్యులు ఎదురు చూస్తున్నారు. **రావులపాలెం:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించింది.పాఠశాలలకు,కళాశాలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు పడ్డారు.మండలంలోని 12 గ్రామాల్లో వర్షం కురుస్తుండటంతో గ్రామాలు జలమయమయ్యాయి, వాణిజ్య పంట పొలాలు నీట మునిగాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల ప్రాంగణాల్లో వర్షపు నీరు చేరడంతో విద్యార్థులు, ఉద్యోగులు అవస్థలు పడ్డారు. అరిటి మార్కెట్ యార్డు, రైతు బజారు నీట మునిగాయి. తహశీల్దార్ కార్యాలయం రోడ్డు లో మోకాలి లోతు నీరు చేరడంతో కార్యాలయానికి వచ్చే అర్జీదారులు ఇబ్బందులకు గురియ్యారు. స్థానిక బస్టాండ్ నీట మునగడంతో ప్రయాణికులు హైవేను ఆశ్రయించాల్సి వచ్చింది.



రావులపాలెం తహశీల్దార్ కార్యాలయం వద్ద వర్షం నీరు

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

డిసిసి అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు

ప్రజాశక్తి- మామిడికుదురు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అండగా నిలవాలని డిసిసి అధ్యక్షుడు మాజీ ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. నగరంలో ఆయన స్వగృహం లో గురువారం పి.గన్నవరం నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం కైవసం చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఎపి కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్‌కి పూలమాలలు వేచి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో పి సి సి సభ్యులు మాచవరపు శ్రీమన్నారాయణ, నాగవరపు నాగరాజు, నేతల నాగరాజు, కొండేటి వెంకటే శ్వరరావు, అప్పన శ్రీరామకృష్ణ, చిట్యాల జోగేశ్వ రరావు, బొంతు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరిని సన్మానిస్తున్న కొండేటి చిట్టిబాబు

నేరాలు ఘోరాలు

గల్లంతైన విద్యార్థి మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - కాట్రేనికోన రూరల్

గోపులంక వద్ద గోదావరిలో గల్లంతైన శ్రీ వేలు వెన్ను ఇంజనీరింగ్ విద్యార్థి కూతాని సాయి చంద్ర(21) మృతదేహం గురువారం రాత్రి లభ్యమైంది. స్థానిక మత్స్యకారులు గోదావరిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టిన రాత్రి వరకు ఆచూకీ లభించలేదు. చివరి ప్రయత్నంగా స్థానిక మత్స్యకారులు గాలింపు చేపట్టడంతో ఘటనా స్థలం వద్దే మృతదేహం లభ్యమయింది. కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ, తహశీల్దార్ పి.త్రినాధరావు, ఆర్ఐ సుబ్రహ్మణ్యం మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

14.5 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గురువారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో ఎస్ఐ శివనాగు గురువారం సిబ్బందితో వాహనాలు తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నేపథ్యంలోనే మోటార్ సైకిల్‌పై ఇద్దరు వ్యక్తులు 14.5 కేజీల గంజాయిని తరలిస్తున్నట్లు ఈ తనిఖీల్లో గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట కేతావత్ స్వామి నాయక్, ఎం.బాల గణేష్‌ను అరెస్టు చేశారు.

రూ.లక్ష విలువైన నగలు చోరీ

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం బొర్రంపాలెం గ్రామంలో సుమారు లక్ష రూపాయలు విలువ చేసే ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఎస్ఐ శివనాగు తెలిపిన వివరాల ప్రకారం..బొర్రంపాలెం గ్రామానికి చెందిన మంగిన వీర వెంకటేశ్వరరావు, తన కుటుంబంతో పాటు ఉపాధి నిమిత్తం హైదరాబాదులో ఉంటున్నారు. ఈనెల మొదటి వారంలో వచ్చి వికలాంగు పెన్షన్ తీసు కునేందుకు వచ్చి తిరిగి హైదరాబాద్ వెళ్లిపోయారు గురువారం ఉదయం ఇంటి తలుపుల తాళాలు పగలగొట్టి ఉండటంతో స్థానికులు వెంకటేశ్వరరావుకు సమాచారం ఇచ్చారు. దీంతో వెంకటేశ్వరరావు బంధువు భేరి వీరలక్ష్మి వచ్చి చూడగా బీరువాలో లక్ష రూపాయల విలువ చేసే ఆభరణాలు, దేవుడి గదిలో రూ.20 వేలు చోరీకి గురయినట్లు గుర్తించారు. వీరలక్ష్మి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-రాజానగరం

ఇన్‌స్ట్రాగామ్‌లో పరిచయమైన వ్యక్తి బ్లాక్‌మెయిల్ చేయడంతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కాతేరులో చోటు చేసకుంది. ఎస్ఐ మనోహర్ తెలిపిన వివరాలు. గ్రామానికి చెందిన ఉల్లి ఉమా దేవి (32)కి ఏడాది క్రితం విశాఖపట్నంకు చెందిన ఒక వ్యక్తితో ఇన్‌స్ట్రాగామ్‌లో పరిచయం ఏర్పడింది. అనంతరం ఆమె అతడికి బంగారు వస్తువులు ఇచ్చింది. అతడు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడంతో అత్త వారింట్లో గొడవ జరిగింది. దీంతో ఆమె పుట్టింటికి వెళ్లి చీరతో సీలింగ్‌కు బుధవారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె ఏడాది చిన్నారి ఉంది. ఆమె తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ మనోహర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గొర్రెల అపహరణ : నిందితుల అరెస్టు

ప్రజాశక్తి -గోకవరం

రంగంపేట మండలం వడిశలేరు గ్రామానికి చెందిన తర్రా నాగేశ్వరరావు సెప్టెంబర్ 9న గోకవరం మార్కెట్‌కు తన 4 గొర్రెలను అమ్మడానికి తీసుకువెళ్లారు. గొర్రెలను మార్కెట్లో ఉంచి పక్కకు వెళ్లి తిరిగి వచ్చేసరికి మూడు గొర్రెలు కనబడలేదు. గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు గుర్తించి గోకవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ పవన్ కుమార్ కేసు దర్యాప్తు చేపట్టారు. గోకవరం డ్రైవర్స్ కాలనీకి చెందిన తెలగపాములకు చెందిన బండి పోసియా, పసుపులేటి దేవదాసు గొర్రెలను మార్కెట్ నుంచి అపహరించినట్టు గుర్తించారు. గొర్రెలను స్వాధీనం చేసుకుని వాని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

బంగారు ఆభరణాల అపహరణ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడకు చెందిన చిటికెన సోమరాజు నివాసంలోని ఇంటి కబోర్డ్‌లో ఉంచిన 40 కాసుల బంగారు ఆభరణాలు గుర్తు తెలియని దుండగులు అపహరించుకుపోయారని ఎస్ఐ ఎం.అశోక్ గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఆత్రేయపురం మండలంలోని బొబ్బర్లంకకు చెందిన జానా మారుతి శివరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన మామయ్య చిటికెన సోమరాజు జొన్నాడలో నివాసం ఉంటున్నారు. సోమరాజు భార్య అనారోగ్యం కారణంగా ఇంటికి తాళం వేసి గత కొంతకాలంగా హైదరాబాదులో వారు ఉంటున్నారు. ఎప్పటిలాగే పనిమనిషి గురువారం ఉదయం ఇల్లు శుభ్రం చేయుటకు వచ్చింది. ఇంటి డోర్ తీసి ఉండటం గమనించి వెంటనే విషయం తనకు తెలియపరచగా ఫిర్యాది వచ్చి చూసుకోంది. ఇంటి మెయిన్ డోర్ తలుపు పగలగొట్టి ఇంటిలోనికి ప్రవేశించి ఇంటి కబోర్డ్ లో ఉండవలసిన సుమారు 40 కాసుల బంగారాన్ని ఎవరో గుర్తుతెలియని దొంగలు ఆపహరించిపోయారని గుర్తించింది. ఈ మేరకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి, సిఐ సిహెచ్.విద్యాసాగర్ కి సమాచారం అందజేయగా ఆయన ఘటన స్థలానికి వచ్చి పరిశీలించడం జరిగింది. అలాగే క్లూస్ టీం ఎస్ఐ ప్రవీణ్ కుమార్ వచ్చి నేరస్థలంలో ఫింగర్ ప్రింట్స్‌ను సేకరించారు. దోషులను గుర్తించేందుకు అని చర్యలు తీసుకుంటూ దర్యాప్తు చేస్తున్నారు.

ఆదిత్యలో 3 రోజుల వర్క్ షాప్ ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం ఫర్ ఎలక్ట్రిక్ వెహికల్స్' అనే అంశంపై 3 రోజుల వర్క్షాప్ గురువారం ప్రారంభం అయింది.ఈ సదస్సుకు రిసోర్స్ పర్సన్స్‌గా జెఎన్‌టియుకె ప్రొఫెసర్ డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ కెఆర్‌కెవి.ప్రసాద్, పి.బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కెఆర్‌కెవి.ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తు మొత్తం ఎలక్ట్రిక్ వెహికల్స్ మీదనే ఆధారపడాల్సివుంటుందన్నారు.

ఇసుక రీచ్‌లను పరిశీలించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలం లోని కోరుమిల్లి, తాతపూడి, నారాయణలంక, కపిలేశ్వరపురం 1,2 ఇసుక రీచ్ లు ను గురువారం రామచంద్రపురం ఆర్‌డిఒ అఖిల్ కోసర్ బానో పరిశీలించారు. కోరుమిల్లి ఇసుకరీచ్ వద్దకు స్థానిక రైతులు పొలం మీదుగా వేశారని అధికారులు ఆర్‌డిఒకి వివరించారు.పట్టా భూమి లో ఇసుక మేట తొలగించుకునేందుకు అనుమతి కోరుతూ రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసామని కుళ్ల గ్రామానికి చెందిన సంబంధిత రైతు చిట్టూరి ప్రసాద్ ఆర్‌డిఒ దృష్టికి తీసుకు వచ్చారు.తనకు అనుమతులు మంజూరు చేస్తే ప్రభుత్వ నిబంధనలు మేరకు పట్టా భూములలో మేట వేసిన ఇసుక తొలగిస్తానన్నారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు త్వరలో ఇసుక రీచ్ లు తెరిసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్‌డిఒ తెలిపారు. ప్రస్తుతం ఇసుకరీచ్ లకు వాహనాలు చేరే విధంగా బాటలు అభివద్ధి చెయ్యవలసిన ఆవశ్యకతను అధికారులు గుర్తించారు. ఆర్‌డిఒ వెంట తహశీల్దార్ పి.చిన్నారావు, మైన్స్ అధికారులు, సర్వేయర్, కపిలేశ్వరపురం గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు కామేశ్వరరావు, శివ చక్రవర్తి, విఆర్ఒలు పాల్గొన్నారు.




ఇసుక రీచ్‌లపై అధికారులను వివరాలు అడుగుతున్న రామచంద్రపురం ఆర్‌డిఒ

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా అన్నారు. మండల పరిధిలోని పలు ఎస్సి, బిసి విద్యార్థుల సంక్షేమ హాస్టళ్లను ఆ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కోర్టు ఆదేశాల మేరకు గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా హాస్టల్ లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రూమ్స్ లో ఫ్యాన్స్ ఉన్నాయా కిటికీలకు దోమల మెస్‌లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరిపడు బెడ్స్ ఉన్నాయా అని పరిశీలించారు. స్టాక్ రిజిష్టర్ పరిశీలించి మెను ప్రకారం భోజనం అందుతుందా అని ప్రశ్నించారు. అనంతరం వండిన వంటలు రుచి చూశారు.విద్యార్థులకు టాప్ వాటర్ అందుతుందా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా హాస్టళ్ల సంక్షేమ వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.



హాస్టళ్ల తనిఖీలో భాగంగా రికార్డులు పరిశీలిస్తున్న మెజిస్ట్రేట్

రోడ్ల పనులకుశంకుస్థాపన

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలం లోని యనమదల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ.10 లక్షల తో నిర్మించనున్న రెండు సిసి రోడ్లకు గ్రామ సర్పంచ్ పంపన వీర వెంకట రమణ శంకుస్థాపన చేశారు. మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ రోడ్లు లేని ప్రాంతాల్లో సిసి రోడ్లు నిర్మాణం వల్ల సమస్యలు కొంతమేర పరిష్కారం అవుతాయని అన్నారు. పల్లె పండుగలో గ్రామ సమస్యలు పరిష్కారం మంచి పరిణామం అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పద్మజ్యోతి, మాజీ ఎంపిటిసి సభ్యుడు విత్తనాల వెంకటరమణ, టిడిపి నాయకులు నిమ్మగడ్డ విజయ, గణ్ణం కృష్ణమూర్తి, చింతపల్లి సత్తిబాబు, ఈరెళ్ళ చిరంజీవి, కోటి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్ల కు శంకుస్థాపన చేసిన యనమదల సర్పంచ్ పివి.రమణ

జిల్లా స్థాయి విద్యా వైభవ్ ఒలింపియాడ్ పోటీల నిర్వహణ

ప్రజాశక్తి - అమలాపురంసిటీ

పిఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పీఎం శ్రీ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు ఘనంగా జిల్లాస్థాయి విద్య వైభవ్ ఒలింపి యాడ్ పోటీలు నిర్వ హించినట్లు డిఇఒ ఎం.కమల కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థు లకు జిల్లాస్థాయి పోటీలను స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లలో విద్యా వైభవ్ ఒలింపియాడ్ పోటీలను నిర్వహించామ న్నారు జిల్లాలో ఉన్న 26 పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారని. పోటీల్లో భాగంగా పలు అంశాల్లో ఈ పోటీలు నిర్వహించామన్నాయరు. అనంతరం విజేతలకు బహుమతులను డిఇఒ తదితరులు అందజేశారు.



ఎంపికైన విద్యార్థులతో డిఇఒ కమల కుమారి

సొంత మండల, డివిజన్ కేంద్రాల్లో శిక్షణ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఎస్‌జిటిలకు ఎస్ఎఎల్‌టి శిక్షణను సొంత మండల, డివిజన్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేయాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు పోతంశెట్టి దొరబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది 21 అక్టోబర్ నుంచి 21 ఫిబ్రవరి 2025 వరకు మొత్తం 14 విడతల లో రెసిడెన్షియల్ పద్ధతిలో 6 రోజుల శిక్షణను కొన్ని జిల్లాలను కలిపి ఒక చోట ఏర్పాటు చేశారని, దీనివలన ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. నాలుగైదు జిల్లాలు కలిపి రెసిడెన్షియల్ ప్రోగ్రాం కాకుండా రెండు లేదా మూడు మండలాలు కలిపి లేదా నియోజక వర్గాల హెడ్ క్వార్టర్లో ఏర్పాటు చేస్తే ఉపాధ్యాయులకు అనుకూలంగా ఉంటుందని జిల్లా విద్యా శాఖాధికారులను, సమగ్ర శిక్ష అధికారులను కోరారు.

మారిన నవోదయ వెబ్‌సైట్

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నవోదయ విద్యాలయంలో 9, 11 తరగతుల్లో ఖాళీలు భర్తీ కోసం ప్రకటించిన నోటిఫికేషన్‌లో ఇచ్చిన వెబ్‌సైట్ అనివార్య కారణాల వల్ల పని చేయడం లేదని, అందువల్ల వెబ్‌సైట్‌ను మార్పు చేసినట్లు ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ కె.రామకృష్ణయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం 8,10 తరగ తులు చదువుతున్న విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరంలో 9,11 తరగతుల్లో ప్రవేశా నికి సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వటం జరిగి ందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు కొత్త వెబ్‌సైట్ ఏర్పాటు చేశామన్నారు. https://cbseitms.nic.in/2024/nvsix,https://cbseitms.nic.in/2024/nvsix_11/ వెబ్‌సైట్లు ద్వారా దరఖాస్తు చేయాలని సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీలు

ప్రజాశక్తి - యానాం రూరల్

స్థానిక ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని ఆర్ఎఒ మునిస్వామి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఒపిడి, ఫార్మసీ విభాగాలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిడిటి.రవిశంకర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE 1st ADDL. SENIOR CIVIL JUDGE COURT, KAKINADA

I.P.No.02/2017

Between

DULIPUDI VEERA VENKATA NAGAVENI & OTHERS ... Petitioners

AND

DULIPUDI EESWARI AND & 3 OTHERS ... Respondents

NOTICE

పై నెంబరు Insolvency Proceedings. లో 1,3, respondents అయిన Dulipudi Eeswari, W/o. Adinarayana, బెజవాడ వారి వీధి, యానాం మరియు Chinthalapudi Venkata Lakshmi, W/o. Venkata Nagaraju, Jagannathapuram, Kakinada వారి యిరువురికి ఎన్ని సార్లు సమన్లు పంపించినప్పటికి పుచ్చుకోకుండా Evade చేయుచుండడం వలన పై నెంబరు కేస్‌లో వాయిదా **ది. 28-10-2024 వ తేదీన** వాయిదా అయినందున సదరు తేదిన మీరు స్వయంగా కాని ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరు కావలసియున్నది. లేనిచో మీ పరోక్షమునందు తీర్పు చెప్పబడును అని యిందుమూలముగా తెలియజేయడమైనది.

పిటీషనర్ తరపున న్యాయవాది

Kakinada.
DT. 17-10-2024

N. Nagababu
Advocate, KAKINADA.

దస్తావేజులు పడిపోయినవి

సఖినేటి ప్రకాష్‌రాజు, తండ్రి: రామరాజు అను నేను నా పేరున గల దస్తావేజు నెం. 404/2002 రు గల ఒరిజినల్ సెటిల్‌మెంట్ దస్తావేజును ది. 14-10-2024వ తేదీన నా ఒరిజినల్ దస్తావేజు తీసుకొని ఊరు వెళ్ళు నిమిత్తం రావులపాలెం బస్టాండు వద్దకు వచ్చే సరికి నా ఒరిజినల్ దస్తావేజు గల బ్యాగ్ ఎక్కడో పడిపోయినది. దొరికినవారు దయచేసి ఈ క్రింది అడ్రసుకు తెలియపరచగలరు.

సఖినేటి ప్రకాష్‌రాజు
తండ్రి: రామరాజు
డోర్ నెం. 4-28, రాజుల సంఘం వీధి
రావులపాలెం, సెల్: 9010436456

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 71/2024

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Bodde Murthy Raju and Others ***...Opponents***

Opp-1: Bodde Murthy Raju, S/o. Narasimha Murthy, Hindu, aged 58 yrs, Divisional Engineer, Irrigation Department, E.G.Dt. R/o. D.No. 5-400, High School Road, Rampachodavaram. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.54,052/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 95/2022

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Chaganti Durga Devi and Others ***...Opponents***

Opp-4: Putta Bhavani, D/o. Venkata Rao, Hindu, aged 36 yrs, Student, Boys Hostel, R/o. D.No. 6-19, G.S.L. Medical College, Rajanagaram. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.2,52,775/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 115/2022

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Pachipala Venkata Durga Rao and Others ***...Opponents***

Opp-2: Pachipala Venkata Naga Lakshmi, W/o. P.Kanaka Durga Rao, Hindu, aged 34 years, Property Holder, R/o. D.No. 58-10-1, Sanjeeva Nagar, Panasa Chettu Center, Rajamahendravaram. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.37,51,714/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 135/2021

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Shaik Abdulla and Others ***...Opponents***

Opp-3: Gudala Bhaskara Rao, S/o. Lazar, Hindu, aged 45 yrs, Office Subordinate, Emp. Code: 0304731, G.P.F. No. 22933/ZPPF, M.D.O. Office at Maredumilli, R/o. D.No. 7-143, Nehru Colony, Jaggampeta. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.2,05,150/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.3 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 49/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Undamatla Narasimha Murthy and Others ***...Opponents***

Opp-3: Singamsetti Naga Rama Kumar, Suryanarayana, Hindu, aged 50 yrs, Cable Net Works, Kadiyam, R/o. D.No. 9-68/1, Ramalayam Veedhi, Kadiyapulanka.

Opp-4: Borusu Veera Venkata Subrahmanyam, S/o. Suryanarayana Murthy, Hindu, aged 40 yrs, Dhanalakshmi Nursery and Scaping works, R/o. D.No. 7-16, Borusu vari Street, Kadiyapulanka. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.9,50,400/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.3 మరియు 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 152/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Narala Ramawna Murthy and Others ***...Opponents***

Opp-2: Korukonda Murali Krishna, S/o. Suryanarayana, Hindu, aged 52 yrs, Employee in Municipal Corporation, Junior Assistant, ID No. 0361389, Rajamahendravaram, R/o. D.no. 45-28-3/2, Thadithota, Rajamahendravaram. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.2,00,412/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 150/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Konchada Rambabu and Others ***...Opponents***

Opp-2: Sidagam Satyanarayana, S/o. Appa Rao, Hindu, aged 53 yrs, Head Constable 2596, ID No. 2596, Anaparthy, GPF No. 115711/POL, Badratha No. 65396, R/o. D.No. B. Block, Alamuru, E.G.Dt., ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.1,46,155/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 51/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Undamatla Narasimha Murthy and Others ***...Opponents***

Opp-2: Pachipala Kanaka Durga Rao, S/o. P.S.R.Anjaneyulu, Hindu, aged 43 yrs, Building Construction, R/o. D.No. 13-67, Police Station Road, Kankipadu. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.3,26,962/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 53/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Undamatla Narasimha Murthy and Others ***...Opponents***

Opp-2: Singamsetti Naga Rama Kumar, S/o. Suryanarayana, Hindu, aged 50 yrs, Cable Net Works, Kadiyam, R/o. D.No. 9-68/1, Ramalayam Veedhi, Kadiyapulanka. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.3,26,962/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 269/2021

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Kadi Lakshmi Priyanka and Others ***...Opponents***

Opp-1: Kadi Lakshmi Priyanka, W/o. Divya Satya Pallapa Raju, Hindu, aged 24 yrs, R/o. D.No. 5-1/1, Sivalayam Veedhi, Uppalaguptam, E.G.Dt.,

Opp-5: Alapati Venkateswara Rao, S/o. Lachanna, Hindu, aged 52 yrs, Andhra Paper Limited, Emp ID No. 278532, Operator in A Grade Dept, Converting and Finishing House, PF No: AP/6208/0946, Kadiyam, R/o. D.No. 7-11, Vinayaka Gudi Veedhi, Kadiyam. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.2,14,368/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 మరియు 5 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 101/2022

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
P.Jyothirmayee and Others ***...Opponents***

Opp-3: Namburi Rupa Kiran, S/o. Munivara, Hindu, aged 36 yrs, Lab Attendant, Govt. General Hospital, Emp. Code: 0657922, P.F. No. 110020808883, Guntur, R/o. D.No. 8-16-38, Raja Gopal Nagar, Agathavarappadu, Guntur. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.2,34,235/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.3 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 145/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Dwarampudi Durga Reddy and Others ***...Opponents***

Opp-2: Kovvuri Venkata Rama Reddy, S/o. Udaya Bhaskara Reddy, Hindu, aged 56 yrs, Real Estate and Land Lord, R/o. D.No. 1-78/2, Canal Road, Near Panchayati, Balabhadrapuram. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.43,80,400/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 56/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Singamsetti Naga Rama Kumar and Others ***...Opponents***

Opp-2: Singamsetti Naga Rama Kumar, S/o. Suryanarayana, Hindu, aged 52 yrs, Civil Contractor, R/o. D.No. 9-68/1, Ramalayam Veedhi, Kadiyapu lanka, Kadiyam Mandal. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.29,34,150/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 50/2023

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Undamatla Narasimha Murthy and Others ***...Opponents***

Opp-2: Singamsetti Naga Rama Kumar, S/o. Suryanarayana, Hindu, aged 50 yrs, Cable Net Works, Kadiyam, R/o. D.No. 9-68/1, Ramalayam Veedhi, Kadiyapulanka. ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.3,86,337/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 21/2024

Between:
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ***...Disputant***
AND
Borugadda Prathiba and Others ***...Opponents***

Opp-3: Marri Ravi Chandra, S/o. M.Rebca, Hindu, aged 35 yrs, Manager, Union Bank of India, Emp. ID No: 697943, Location: Tadepalli, Dept, RO, Guntur, R/o. D.No. 113/E, Quarter, Ibrahimpatnam, Krishna Dist.,

Opp-5: Ganji Narendra Babu, S/o. Rajendra Babu, Hindu, aged 44 yrs, Travel Consultancy, R/o. D.No. 4-268/A, Mangalagiri, Guntur Dist., ***...Opponents***

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.15,05,911/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.3 మరియు 5 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA